క్లుప్తంగా

లక్ష్మీనరసింహస్వామి కల్యాణం



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని 14వ వార్డులో కొలువై ఉన్న శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి కల్యాణ వార్షికోత్సవ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ హాజరై స్వామివారు, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామసహాయం సుదర్శనాచారి, అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య, మల్లారెడ్డి, బూర వెంకన్న, రేఖ నవీన్, శ్రీరంగం శోభన్ బాబు పాల్గొన్నారు.

ఘనంగా దోపు సేవ, చక్రతీర్థం



గూడూరు: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు శనివారం ఉదయం దోపు సేవలో గరుడ, హనుమత్ వాహనాలపై స్వామిని పట్టణ వీధులలో ఊరేగించారు. మధ్యాహ్నం 12గంటలకు ఆలయానికి చేరుకోగానే, ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వసంతోత్సవ వేడుకలు భక్తులను కనువిందు చేసింది. అనంతరం పల్లకిలో లక్ష్మీనారాయణస్వామిని సమీప పాకాల వాగుకు చేరుకొని స్వామి వారి చక్రస్నాన ఘట్టాన్ని యాజ్ఞికులు నంద్యాల అనంత శేషరాజన్, సముద్రాల గోపాలక్రిష్ణ, ఆలవెల్లి రామకృష్ణమాచారి, దాశరథి వంశీకృష్ణ వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో లక్ష్మీ నారాయణస్వామి సేవా సమితి ప్రతినిధులు మేరుగు నరేష్‌గౌడ్, కాల్వాని వేణుమాధవ్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, నరేష్, ఐలయ్య పాల్గొన్నారు.

ట్యాంకర్‌తో నీటి సరఫరా

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని 30వ వార్డు నందినగర్ కాలనీలో శనివారం కౌన్సిలర్ ఆరేంపుల విజయ ఇంటింటికీ తిరుగుతూ వాటర్ ట్యాంకర్ ద్వారా వార్డు ప్రజలకు తాగు, వాడకం నీటిని అందించారు. మూడు రోజుల నుంచి నీటికి ఇబ్బందులు పడుతుంటే విజయ స్వయంగా వాటర్ ట్యాంకర్‌తో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నారు.

స్వతంత్ర అభ్యర్థి అశోక్‌ను గెలిపించాలి



మహబూబాబాద్ అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల స్వతంత్ర అభ్యర్థి అశోక్ కుమార్‌ను గెలిపించాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ దార ప్రసాద్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో శనివారం అశోక్‌కు బీఎస్పీ మద్దతు ఇస్తుందని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, అసెంబ్లీ ఇన్‌చార్జ్ గుగులోత్ నరేష్ నాయక్, జిల్లా కోశాధికారి చాణిక్య, నాయకులు రజిని, బాబు పాల్గొన్నారు.

కేసు నమోదు

దంతాలపల్లి: మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో ఈనెల 16న భూ వివాదంలో ముగ్గురి వ్యక్తులపై దాడి చేసిన ఘటనలో శనివారం ఆరుగురి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపాడు. కారుపోతుల వెంకటమ్మ, కృష్ణయ్య, నర్సయ్యలపై దాడి చేసిన కారుపోతుల సోమయ్య, కారుపోతుల భద్రమ్మ, నందారపు సునీత, అయితపు కొండలయ్య, మోర భిక్షం, నందారపు వెంకన్నలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నాడు.

గడ్డివాము దగ్ధం

నర్సింహులపేట: మండలంలోని జయపురంలో ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైంది. జయపురం గ్రామానికి చెందిన రైతు మందుల రవి 200 మోపుల గడ్డివాము పేర్చాడు. శనివారం మొక్కజొన్న సొప్ప దహనం చేస్తుండగా ప్రమాదవశాత్తు పెద్దగా మంటలు వచ్చి పక్కనే ఉన్న గడ్డివామును అంటుకుంది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

పరామర్శ

నెల్లికుదురు: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకుడు సులుగు పూర్ణచందర్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందాడు. శనివారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అడవిని తలపిస్తున్నాయి..

- పిచ్చి మొక్కలతో నిండిపోయిన కాల్వలు
- కబ్జాకు గురవుతున్న ఉపకాల్వల భూములు
- నిద్రమత్తులో ఎస్సారెస్పీ అధికార యంత్రాంగం



కాల్వలో పేరుకుపోయిన ముళ్ల చెట్లు



ఉపకాల్వ కరకట్టను తొలగించి స్థలాన్ని ఆక్రమించుకున్న దృశ్యం

మరిపెడ రూరల్: మండలంలోని ఎస్సారెస్పీ ప్రధాన, ఉపకాల్వలు అంధకారంలో చిక్కుకున్నాయి. కోట్ల రూపాయలు పెట్టి తీసిన కాల్వలకు సిమెంట్ లైనింగ్ లేకపోవడంతో కంపచెట్లు, పిచ్చి మొక్కలతో అడవిని తలపించేల కాల్వలు తయారయ్యాయి. ప్రభుత్వం సాగు జలాలు విడుదల చేసిన సమయంలో కంప చెట్లు తట్టుకొని కాల్వలకు లీకులు ఏర్పడుతున్నాయి. దీంతో ఎగువ ప్రాంత రైతాంగానికి సాగు నీటి జలాలు అందని దుస్థితి నెలకుంది. డీబీఎం60 ప్రధాన కాల్వ నర్సింహులపేట మండలం ద్వారా మరిపెడ మండలంలోనికి ప్రవేశించి చిల్లంచర్ల, నీలికుర్తి, ఆనెపురం, మరిపెడ మండల కేంద్రం మీదుగా ఖమ్మం జిల్లాలోకి ప్రవేశిస్తుంది. సుమారు 20కిలో మీటర్ల మేర ప్రధాన కాల్వ మండల పరిధితో నిర్మించి ఉంది. కొన్ని ఏళ్లుగా కాల్వ మరమ్మతులకు నోచుకోకపోవడంతో కంప చెట్లు, పిచ్చి మొక్కలతో అంధవికారంగా దర్శనమిస్తున్నాయి. మండల పరిధిలోని అనేక పలు ఉప కాల్వలు కలిగి ఉన్నాయి. ఉపకాల్వల్లో సాగు జలాలు సరఫరా కాకపోవడంతో కాల్వలన్నీ కబ్జాకు గురవుతున్నాయి. ఇప్పటికే మండలంలోని ఉపకాల్వల ఇరువైపుల భూములు ఆక్రమణలకు గురయ్యాయి. కొందరు అక్రమార్కులు కాల్వలకు ఇరువైపుల మట్టిని గతంలోనే తరలించుపోయారు. ఎస్సారెస్పీకి ప్రత్యేకంగా అధికార యంత్రాంగం ఉన్నప్పటికి వారు కనీసం కార్యాలయాలకు కూడా రావడంలేదని ఆరోపణలు ఉన్నాయి. అలాంటిది క్షేత్రస్థాయిలో పర్యటించి కాలువలను ఏమి పరిరక్షిస్తారని పలువురు బహిరంగా వారిని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత ఉన్నతాధికార యంత్రాంగం స్పందించి తక్షణమే కాల్వల్లోని కంప చెట్లను తొలగించడంతోపాటు కబ్జాకు గురైన కాల్వ స్థలాలను స్వాధీనం చేసుకొని హద్దులు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కాల్వలకు మరమ్మతులు చేపట్టాలి



కంపచెట్లు, పిచ్చిమొక్కలతో నిండిన ఎస్సారెస్పా కాల్వల మరమ్మతులు చేపట్టిన రైతాంగానికి సాగు జలాలు అందించాలి. కంప చెట్లతో ఎగువ ప్రాంతంలోని రైతాంగానికి సాగు జలాలు అందడం లేదు. అదేవిధంగా ఆక్రమణలకు గురవుతున్న కాల్వలను రక్షించి వాటికి హద్దులు ఏర్పాటు చేయాలని, లేని క్రమంలో భవిష్యత్‌లో సాగు జలాల సరఫరాకు ముప్పు ఏర్పతుంది.

– జాటోతు కేవుల, రైతు, దుబ్బతండా

నకిలీ విత్తనాలు అమ్మితే కేసులు పెట్టాలి



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న చిన్న చంద్రన్న

నెహ్రూసెంటర్: రానున్న వర్షాకాలంలో రైతులు నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్నచంద్రన్న డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతుల సాగుకు అవసరమైన అన్నిరకాల సదుపాయాలను ప్రభుత్వం యద్ధ ప్రాతిపదికన కల్పించాలన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు పట్టుబడుతున్నాయని, జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కృత్రిక కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పూనెం ప్రభాకర్, ములుకూరి జగ్గన్న, పల్లెల పాపరావు, రాపాక శంకరయ్య, ఆలకుంట్ల కొమురయ్య, యాకయ్య, సైదులు, బండపల్లి వెంకటేశ్వర్లు, సత్యం పాల్గొన్నారు.

విత్తనాలు రాయితీపై అందించాలి

గార్ల: ఖరీఫ్‌కు సమాయత్తం అవుతున్న రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రాయితీపై అందించాలని న్యూడెమోక్రసీ పార్టీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హెచ్ లింగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన రైతు సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ పనిముట్లు 50శాతం రాయితీపై రైతులకు పంపిణీ చేయాలన్నాడు. ఎస్సీ, ఎస్టీ చిన్న సన్నకారు రైతులకు ప్రభుత్వం ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశాడు. ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసి, వెంటనే రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. ఈ సదస్సులో పార్టీ మండల కార్యదర్శి సక్రు, ఏఐకేఎంఎస్ నాయకులు ఎం వీరభద్రం, మనోహర్, మంగీలాల్, గణేష్, సక్రు, భద్రాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

దంతాలపల్లి: ఈనెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ శ్రీనువాస్‌రావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 1,352 మంది పట్టభద్రులు ఓటుహక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. అందులో 908 మంది పురుషులు, 444 మంది మహిళలు ఉన్నట్లు పేర్కొన్నారు.

ముగిసిన ప్రచారం

బయ్యారం: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ముగిసింది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల తరఫున బరిలో ఉన్న అభ్యర్థులకు మద్దతుగా ఆయా పార్టీల నాయకులు పట్టభద్రుల ఇంటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.

దరఖాస్తుల ఆహ్వానం

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరం ఇంటర్ ఫస్టియర్ సీట్ల భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ భాగ్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఈసీ, హెచ్ఈసీ గ్రూపుల్లో సీట్లు ఉన్నాయని, ఇందుకుగాను ఈనెల 31 వరకు గురుకుల సొసైటీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

హనుమాన్ శోభాయాత్ర

నర్సంపేట: పట్టణంలోని శివాంజనేయస్వామి ఆలయ ప్రాంగణం నుంచి హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వీధుల్లో శనివారం శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని హనుమాన్ విగ్రహాన్ని ఊరేగించారు.

రైతులు రశీదులు తీసుకోవాలి



దంతాలపల్లి: రైతులతో మాట్లాడుతున్న సందీప్

దంతాలపల్లి: వానాకాలంలో రైతులు కొనుగోలు చేసిన పత్తి, వరి, మొక్కజొన్న, తదితర విత్తనాలకు డీలర్ల దగ్గర తప్పకుండా రశీదులు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి సందీప్ అన్నారు. మండలంలోని రామవరం గ్రామంలో శనివారం విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీధర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ షాపుల్లోనే కొనుగోలు చేయాలి

కేసముద్రం: లైసెన్స్ గల షాపుల్లోనే రైతులు విత్తనాలను తీసుకోవాలని ఏఈఓ మేఘన అన్నారు. శనివారం మండలంలోని కల్వల, గాంధీపురం గ్రామాల్లో నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విత్తనాలు కొనేటప్పుడు బిల్లు, లాట్ నంబర్ రేటు ఉండాలన్నారు. కార్యక్రమంలో గండి శ్రీనివాస్, చింతలూరి రమేష్, పాల శ్రీనివాస్, రామ్‌నర్సయ్య, చీకటి సతీష్, ఆకుల సుధాకర్, మురళీ, వాసు, దేవేందర్‌రెడ్డి, చంద్రం, బద్రులాల్ పాల్గొన్నారు.

జాగ్రత్తలు అవసరం

నెల్లికుదురు: ఈ సీజన్‌లో రైతులు కొనుగోలు చేసే విత్తనాలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేకుంటే నష్టపోవాల్సి వస్తుందని ఏఓ నెలకుర్తి రవీందర్ రెడ్డి రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో శనివారం రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఏఓ మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుడిపై దాడి అప్రజాస్వామికం



సమావేశంలో మాట్లాడుతున్న దేవేందర్

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌పై దాడి చేసి గాయపరిచిన కానిస్టేబుల్ సత్తర్‌పై చర్య తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు బానోత్ దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాండూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లిన శ్రీనివాస్‌పై కానిస్టేబుల్ సత్తర్ శ్రీనివాస్‌పై ఉద్దేశపూర్వకంగా దాడి చేశాడని, ఇది మూమ్మాటికి అప్రజాస్వామక చర్యన్నారు. ఇలాంటి చర్య వల్ల పోలీసులపై సామాన్య ప్రజలకు నమ్మకం పోతుందన్నారు. తక్షణమే సత్తర్‌ను నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశాడు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గొడిశాల మనోజ్ కుమార్, ప్రవీణ్, భరత్, జైపాల్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీ

- రూ. 4.74 లక్షల నగదు, తులం బంగారం, 12 తులాల వెండి ఆభరణాల అపహరణ

మహబూబాబాద్ రూరల్ : తాళం వేసి ఉన్న రెండిళ్లలో చోరీ జరిగింది. ఈ ఘటనలో రూ. 4.74 లక్షల నగదు, తులం బంగారం, 12 తులాల వెండి ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. జిల్లా కేంద్రంలోని రామచంద్రాపురం కాలనీలో జరిగిన ఘటనకు సంబంధించి బాధితుల కథనం ప్రకారం .. మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా విధులు నిర్వహిస్తున్న బానోత్ అనిత, వెంకటేశ్వర్లు దంపతులు తమ స్వగ్రామం రెడ్డిగూడెంలో రైస్ మిల్లు నిర్మాణం కోస రూ.4.70 లక్షల నగదును అప్పుగా తీసుకొచ్చి ఇంట్లో భద్రపరిచారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఇంటికి తాళం వేసి విధులకు వెళ్లారు. విధులు ముగించుకుని మరుసటి రోజు (శనివారం ఉదయం) ఇంటికి వచ్చే సరికి తాళం పగులగొట్టి కనిపించింది. ఇంట్లోకి వెళ్లి చూడగా డ్రెస్సింగ్ టేబుల్‌లో దాచిన రూ.4.70 లక్షల నగదు చోరీకి గురయ్యాయని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా విద్యుత్ శాఖలో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఖదీర్ కుటుంబీకులు తమ బంధువుల ఇంట్లో వేడుకకు ఉండగా కేసముద్రం, అక్కడి నుంచి అన్నారం షరీఫ్‌కు వెళ్లారు. వారు తిరిగి (శనివారం ఉదయం) ఇంటికి వచ్చే సరికి దొంగలు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో భద్రపరిచిన తులం బంగారం, 12 తులాల వెండి ఆభరణాలు, రూ.4 వేల నగదు అపహరించారు. బాధితుల ఫిర్యాదుతో టౌన్ సీఐ దేవేందర్, సిబ్బంది ఫింగర్ ప్రింట్స్ టీంతో ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. కాగా, పట్టణంలో వరుస చోరీలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులు గస్తీని ముమ్మరం చేసి దొంగల బారి నుంచి రక్షించాలని వారు కోరుతున్నారు.

సంక్షిప్త సమాచారం

సత్యనారాయణను గెలిపించాలి

మహబూబాబాద్ అర్బన్: పట్టభద్రుల ఉప ఎన్నికల్లో రిటైర్డ్ ఎంఈఓ పూజారి సత్యనారాయణను మెజార్టీతో గెలిపించాలని మానవ హక్కుల జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొగ్గుళపల్లి భద్రయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని నర్సంపేట బైపాస్ రోడ్డులో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో హరీశ్, భాస్కర్, శ్రీను, బాలు నాయక్, విజయ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



గార్ల: బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆర్.విమల్‌కుమార్‌జైన్ కోరారు. శనివారం కరపత్రాలతో పార్టీ నాయకులతో కలసి ఆయన ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జంపాల శ్రీను, జశ్వంత్ ఠాగూర్, తోడేటి నాగరాజు, రాము, దేవా, వీర్యా, బుచ్చిబాబు, హరినాయక్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నాయకుడి మృతి

గార్ల: టీడీపీ సీనియర్ నాయకుడు పల్లా రాములు(75) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందాడు. టీడీపీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పార్టీ జిల్లా నాయకులు కత్తి సత్యం, మేడేపల్లి దశరథ్, పిడమర్తి రమేష్ సందర్శించి బాధిత కుటుంబ సభ్యుల పరామర్శించారు.

సబ్సిడీ విత్తనాల పంపిణీ



బయ్యారం: రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసిన జీలుగ, జనుము విత్తనాలను శనివారం బయ్యారం సొసైటీలో మండల వ్యవసాయాధికారి రాంజీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈఓ సురేష్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలు ప్రారంభం కాకముందే యూనిఫాం అందించాలి

గంగారం: 2024–25 విద్యాసంవత్సరం జూన్ లో ప్రారంభం కానుండడంతో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు యూనిఫాంలు కుట్టడం వేగవంతం చేయాలని మహబూబాబాద్ డీఈఓ ఆజాద్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో యూనిఫాంలు కుడుతుండడంతో శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పలు సూచనలు, సలహాలు చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థులకు యూనిఫాంలు అందించేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీదేవి, ఏపీఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ అమలు చేయాలి

గూడూరు: రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు సబ్సిడీపై అందించి జూన్ లోపే రుణమాఫీ అమలు చేయాలని ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు మామిడాల భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఈమేరకు ర్యాలీ నిర్వహించి తహసీల్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం జడ సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొని అయిలయ్య, సీతారామయ్య, వెంకటయ్య, అచ్చన్న, లింగన్న, పద్మ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకులో కల్తీ..!

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ శివారులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో కల్తీ జరుగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాను డీజిల్ పోయించుకోగా నీళ్లు కలిశాయని తెలుపుతూ ఓ వాహనదారుడు బంక్ నిర్వాహకుల దృష్టికి శనివారం తీసుకెళ్లాడు. ఆయన వరికోత యంత్రం కోసం శుక్రవారం రాత్రి రూ.4,500 డీజిల్ తీసుకెళ్లి వాహనంలో పోయగా మొరాయించిందని తెలిపాడు. తాము బంకులో కల్తీ చేయలేదని, వినియోగదారుడి వద్దే నీళ్లు కలసి ఉంటాయని బంకు నిర్వాహకులు తెలుపగా కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. కల్తీ అయిన డీజిల్‌కు బదులు కల్తీలేని డీజిల్ అందించాలని డిమాండ్ చేయగా బంకు నిర్వాహకులు మరోసారి వాహనదారుడికి డిజిల్ అందించినట్టు తెలిసింది. కాగా ఇదే బంకులో గతంలో పలుమార్లు కల్తీ అయినట్టు గొడవలు జరిగాయి. తూనికల, కొలతల శాఖ అధికారులు విచారణ చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వారంరోజులుగా కదలని చెత్తట్రాక్టర్



మరిపెడ రూరల్: మరిపెడ మండలం భూక్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ట్రాక్టర్ ట్రాలీ చెత్తతో నిండుకుంది. వారంరోజులు దాటిన చెత్త ట్రాలీ ఉన్నచోటునుంచి కదలడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. చెత్త ట్రాక్టర్‌పై గ్రామ పంచాయతీ సిబ్బందిని గ్రామస్తులు నిలదీయగా ట్రాక్టర్‌లో డీజిల్ లేదని, ఏం చేయలేమని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. దీంతో వారం రోజులకు పైగా చెత్తట్రాక్టర్ అక్కడే ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుందని తండావాసులు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే చెత్త ట్రాక్టర్‌ను డంపింగ్ యార్డుకు తరలించడంతోపాటు తండాలో పేరుకపోయిన చెత్తను కూడా తొలగించేలా చర్యలు చేపట్టాలని భూక్యతండా జీపీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న



గార్ల: ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. శనివారం గార్లలోని పట్టభద్రుల ఓటర్ల ఇళ్లకు వెళ్లి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా నాయకుడు గుండా వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, ఎంపీపీ నాగరాజు, మండల అధ్యక్షుడు రామారావు, కృష్ణగౌడ్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

కురవి: తీన్మార్ మల్లన్న గెలుపు కోసం సీరోలు మండలం చింతపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జెరిపోతుల మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ప్రచారం చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎన్.రాజేందర్‌కుమార్ ఆధ్వర్యంలో మల్లన్న గెలుపు సమావేశం నిర్వహించారు. అధికార ప్రతినిధి భూక్య బాలునాయక్, మోహన్‌రావు పాల్గొన్నారు. తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి శనివారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రాజన్న, నాయకులు వెంకన్న, సమ్మయ్య పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ జిల్లా కేంద్రంలోని గుమ్మనూరు ప్రాంతంలోని 14, 15 ,16వ వార్డులలో టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజు, రామచంద్రు, రాము, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్: తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్‌చంద్‌జైన్, మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, నాయకులు పాల్గొన్నారు.

కేసముద్రం: తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్ అన్నారు. శనివారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యాకాంబ్రం, లక్ష్మారెడ్డి, మల్లయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

దంతాలపల్లి/చిన్నగూడూరు: తీన్మార్ మల్లన్నను గెలిపించాలని మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బట్టునాయక్, ఎంపీటీసీ సభ్యులు నెమ్మతి యాకయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి



మహబూబాబాద్ అర్బన్: ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

మహబూబాబాద్ అర్బన్: ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, నాయకులు గోగుల రాజు, డొలగర్ శంకర్, చిదిరాల శరత్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని జిల్లా సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ లక్ష్మణ్ నాయక్ కోరారు. మండలంలోని ఇస్లావత్ తండా (ఎస్) గ్రామంలో ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో మాజీ వార్డు సభ్యుడు బానోత్ వెంకటేష్ పాల్గొన్నారు.

భూదాన్ భూములను పరిరక్షించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

చిన్నగూడూరు: లక్షలాది రూపాయలు విలువ చేసే భూదాన్ భూములను ప్రభుత్వం పరిరక్షించాలని చిన్నగూడూరు గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. శనివారం ప్రజలు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి లేని నిరుపేదల కోసం దేశవ్యాప్తంగా జరిగిన భూదానోద్యమంలో చిన్నగూడూరుకు సుమారు నాలుగున్నర ఎకరాల భూమిని పేదల కోసం దాతలు విరాళంగా అందజేశారని తెలిపారు. అట్టి భూమిని గ్రామంలో కొంతమంది వ్యక్తులు ఆ భూమిపై తప్పుడు కాగితాలు సృష్టించి కోర్టు నుంచి డిజిటలైజేషన్ చేయమని పత్రాలు సేకరిస్తున్నారన్నారు. అక్రమంగా కాగితాలు సృష్టించిన వారిపై ప్రభుత్వం చట్టరీత్యా చర్య తీసుకుని భూమిని కాపాడాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, గ్రామస్తులు డేగటి సూరయ్య, నర్సయ్య, యాకయ్య తదితరులు ఉన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్ : 9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్ పాషా, (S.R) : 7997958185
బి. సతీష్ (S.R) (డోర్నకల్) : 9640394736
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646